Vol/సంపుటి: 1 | No./సంచిక: 317 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 16 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

సిద్దిపేటలో ఐటీ టవర్స్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు

- కలలో కూడా ఐటీ టవర్ వస్తుందని అనుకోలేదు: హరీశ్
- రాబోయే రోజుల్లో మంత్రి కేటీఆర్ సహకారంతో మరికొన్ని పరిశ్రమలు తెస్తాం
- మంత్రి కేటీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువే
- కేటీఆర్ లాంటి ఐటీ మినిస్టర్ ఇతర రాష్ట్రాల్లో కావాలని యువత కోరుకుంటుంది
- సిద్దిపేటను చూసి అసూయపడేలా మంత్రి హరీశ్‌రావు అభివృద్ధి చేస్తున్నారు: కేటీఆర్
- తెలంగాణ మోడల్ అంటే సమగ్ర, సమీకృత, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి
- ఉద్యమ నాయకుణ్ణి అందించిన జిల్లా సిద్దిపేట గడ్డ

2లో..

విశాఖ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్

రంగంలోకి దిగిన పోలీసులు
ఆడిటర్ సహా ఎంపీ భార్యా పిల్లల విడుదల

2లో..

నాగపూర్‌లో బీఆర్ఎస్ ఆఫీస్

ప్రారంభించిన సీఎం కేసీఆర్

2లో..

దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యోగులు సర్టిఫికెట్ల కోసం బీసీల తిప్పలు

- వందల అప్లికేషన్లు పెండింగ్
- దగ్గర పడుతున్న బీసీలకు లక్ష స్కీమ్ గడువు
- తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ పరుగులు

పెట్టేరు జూన్15 (యదార్థవాది) సర్కారు చెప్పేదొకటి చేసేదొకటి అన్న చందంగా వ్యవహరిస్తోంది. అట్టహాసంగా ప్రకటించిన బీసీలకు లక్ష ఆర్థిక సాయం స్కీమ్ దరఖాస్తు కోసం జనాలకు గోస తప్పడం లేదు. ఈనెల 20 వరకే గడువు పెట్టగా ఆలోపు అప్లై చేసుకోవడం కష్టంగా మారింది. దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్ల అందజేతలో రెవెన్యూ ఆఫీసర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని దరఖాస్తు దారులు అంటున్నారు. ఎప్పటికప్పుడు క్లియర్ చేయని కారణంగా రోజురోజుకూ పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య పెరిగిపోతోంది. ఉద్యోగులంతా సర్కారీ దశాబ్ది ఉత్సవాల్లో తీరిక

మిగతా 2లో..

జైలులో తండ్రిని పరామర్శించిన అవినాశ్ రెడ్డి

హైదరాబాద్,జూన్15(యదార్థవాది) వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్టయి ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. భాస్కర్ రెడ్డిని అయన కొడుకు, కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కలిశారు. ఇటీవల భాస్కర్ రెడ్డి అస్వస్థతకు గురైన నేపథ్యంలో పరామర్శించారు. తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముఖాఖత్‌లో భాగంగా తండ్రిని కలిసేందుకు అవినాశ్ రెడ్డికి జైలు అధికారులు అనుమతి ఇచ్చారు. కాగా ఇదే కేసులో అవినాశ్ రెడ్డి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలుమార్లు సీబీఐ విచారణకు హాజరయిన విషయాలు తెలిసినవే.

గుజరాత్‌లో బిపర్ జాయ్ బీభత్సం

వది సంవత్సరాల రికార్డులు బద్దలు కొట్టిన తుఫాను
కొండ చరియలు విరిగిపడి ఐదుగురు మృతి
రంగంలోకి దిగిన ఎన్టీఆర్ఎఫ్ బృందాలు

అహ్మదాబాద్ జూన్15 (యదార్థవాది) బిపర్ జాయ్ తుఫాన్ గుజరాత్ తీరాన్ని వణికిస్తోంది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్ జాయ్ తుఫాను తీరం వైపు దూసుకొస్తోంది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్‌డిఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. 'తుఫాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు

మిగతా 2లో..

ఆ ఇద్దరి ఉద్యాగాలు ఊడగొట్టాలి

కేసీఆర్, కేటీఆర్ తీరుపై మండిపడ్డ రేవంత్

రాష్ట్రంలో 80 సీట్లు గెలిపించే బాధ్యత నాదే
పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్

హైదరాబాద్,జూన్15(యదార్థవాది) కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే కర్ణాటకలో మాదిరిగా హామీలన్నీ కాంగ్రెస్ అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలో కూడా మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పిస్తామన్నారు. తమ పథకాలను కేసీఆర్ కాపీ కొట్టాలని చూస్తున్నారని.. అయినా తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను నమ్మరన్నారు. అదిలాబాద్‌లో 8 అసెంబ్లీ స్థానాలు మీరు గెలిపించండి రాష్ట్రంలో 80 అసెంబ్లీ స్థానాలు గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు జన్మదిన కానుక ఇద్దాం అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రేవంత్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం రేవంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్నను జోకుడు రామన్న అంటే బాగుంటదని విమర్శలు గుప్పించారు. జోగు రామన్న చెల్లని రూపాయని కేసీఆర్ నిర్ణయించారని, అందుకే జోగు రామన్నకి మళ్లీ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. అదిలాబాద్‌కు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. అదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందని

మిగతా 2లో..

కరోనాను మించిన వైరస్ కేసీఆరే

గులాబీ పాలన పోతేనే ప్రజలకు శాంతి
కెసిఆర్‌పై విమర్శలు గుప్పించిన షర్మిల

హైదరాబాద్,జూన్15(యదార్థవాది) కరోనా కంటే మించిన వైరస్‌లు వస్తాయని జోస్యం చెప్పే దొర.. తెలంగాణ సమాజాన్ని పట్టి పీడిరచే మీ కంటే పెద్ద వైరస్ ఏది రాదు లే. అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల విమర్శలు గుప్పించారు. ప్రతీ రోజు ఏదోఒక అంశంపై సీఎంను షర్మిల ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా, నిమ్స్ ఆస్పత్రి విస్తరణకు కేసీఆర్ శంకుస్థాపన చేయడంపై విమర్శలు గుప్పించారు. 'మీ దరిద్రపు పాలనే తెలంగాణ ప్రజలను పట్టి పీడిరచే అతి పెద్ద వైరస్. రాష్ట్ర

మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి..

బహిష్కరించారు. జగన్ సీఎం అయిన తర్వాత ఇండియన్ క్రికెట్ టీంకు ఏపీ నుంచి మొదటగా ప్రాతినిధ్యం వహించడం, టెస్ట్ కీపర్ గా వ్యవహరించడం నాకు గర్వంగా ఉందని భరత్ అన్నారు. ఈ విషయాలు సీఎంతో పంచుకున్నాను. ఆయన కూడా చాలా సంతోషంగా ఫీలయ్యారు. మీరు నాకు ఇన్స్పిరేషన్గా భావిస్తూ, ఒక క్రికెటర్గా మీ మద్దతు నాకు అవసరం అని చెప్పాను. సీఎం కూడా దేశం గర్వపడేలా, మన రాష్ట్ర పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. ఏపీలో మౌలిక వసతులు బాగా పెరుగుతున్నాయి. అలాగే స్పోర్ట్స్ ప్రమోషన్ కూడా బావుంది. క్రీడారంగంకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఒక క్రికెటర్గా చాలా బావుంది. ముందుండి ప్రోత్సాహం వల్ల నాలాంటి క్రీడాకారులు మరింతగా వెలుగులోకి వస్తారు, థ్యాంక్యూ. ఈ సమావేశంలో కేఎస్ భరత్తో పాటు ఆయన తల్లిదండ్రులు మంగాదేవి, శ్రీనివాసరావు, కోచ్ శిష్టాకరణ, కుటుంబ సభ్యులు, ఎంపీ వి.వి.మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

ఆ ఇద్దరి ఉద్యోగాలు ఊడ గొట్టాలి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ మంత్రి ఉన్నా అక్కడి ప్రజలకు ఇల్లు రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకునే వేరేలకు రూ.5లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు వేరేలకు ఉచిత వైద్యం అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డల కష్టాలు తీరుస్తామని ఆయన సృష్టం చేశారు. షాద్నగర్ ప్రజలు కాంగ్రెస్ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి షాద్నగర్ ప్రజలు రెండుసార్లు మోసపోయారన్నారు. కర్ణాటకలో బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలు కాంగ్రెస్ను గెలిపించారని తెలిపారు. ముఖ్యమంత్రి తెలంగాణలో కూడా కేసీఆర్కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్కు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రాబోయే ప్రభుత్వంలో తాను కూడా భాగస్వామి అవుతానని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కరోనాను మించిన వైరస్ కేసీఆరే

మొదటిపేజీ తరువాయి..

ఖజానా ఖాళీ చెయ్యడానికే పుట్టిన మహమ్మారి మీ పాలన. ప్రజలను అప్పులపాలు చెయ్యడానికి పట్టుకున్న వైరస్ మీరు. కరోనాతో పోరాటి సిలిచామేమో కానీ.. బీఆర్ఎస్ వైరస్ కంట పడితే కేలే ఖతం దుకాణం బంద్. ఇక రాష్ట్రంలో వైద్యాన్ని ఉద్ధరించినట్లు ఉద్దెర మాటలు చెప్పే దొర గారు.. సిస్.. సిస్టరణకు కొవ్వని కాయ కొట్టారు సరే.. గత శకుంస్థానన సంగతి ఏంలో జర చెప్పు సారు. అంటూ ప్రశ్నలు గుప్పించారు. 15 వందల కోట్లతో ఉస్మానియా దవాఖానకు కడతామని చెప్పిన టిన్ టవర్స్ ఎక్కడ..?. నగరం నలుమూలల నాలుగు పెద్దాసుపత్రులు ఎక్కడ..?. అక్కడ కార్పొరేట్ వైద్యం ఏమాయే.. ఎంబస్సీను మించిన ట్రీట్మెంట్ కన పడదాయే. కొత్తగా కొత్త 14 నెలలైనా పూనాదిరాయి పడక పాయె. దొర పిలా సాకు కొత్త సచివాలయం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. కమిషన్ల కక్కు కాళేశ్వరం మీద పెట్టిన దృష్టి వైద్యాభివృద్ధి మీద లేదు. కొత్తగా కొత్తాయి, శంకుస్థాపనలు ఇదే మీరు 10 ఏళ్లలో సాధించిన ఆరోగ్య తెలంగాణ. మీ మహత్మాన్ పాలన అంతానికి ఇంటక్స్ రెడీ అయ్యింది దొర గారు' అంటూ పర్రల వ్యాఖ్యలు చేశారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యోగులు సర్టిఫికెట్ల కోసం బీసీల తిప్పలు

మొదటిపేజీ తరువాయి..

లేకుండా గడువు తుండదంతో అప్లికేషన్ల పండల సంఖ్యలో పెండింగ్ ఉన్నాయి.స్కూల ఇబీవల ప్రకటించిన దీసీ బంధు పథకంతో పాటు విద్యా సంవత్సరం ఆరంభం కావడంతో సర్టిఫికెట్ల కోసం మీసేవా సెంటర్లకు జనాలు క్యూ కడుతున్నారు. కులం, ఆదాయం, నీవాసం వంటి సర్టిఫికెట్లను తెచ్చుకునేందుకు నానా పాట్లు పడాల్సి వస్తోంది. మీ సేవలో అప్లై చేసుకున్నా తహశీల్దార్ ఆఫీస్ లకు వెళ్లి క్షీయర్ చేసుకుంటే తప్ప మాక్షం కలుగడం లేదు.ఖాష్టంపై ఎవరైనా అధికారి ఎందలో తిరుగుతున్నం. ఉత్కవాల కార్యక్రమాలు చేపడుతున్నామంటూ,సైట్ రావట్లేదని రెవిన్యూ స్టాఫ్ సమాధానాలు ఇస్తున్నారు.సర్టిఫికెట్ల కోసం అప్లై చేసుకున్న వారికి మాత్రం చుక్కలు కనపడుతున్నాయి. ముఖ్యంగా దీసీ అర్థిక సాయం దరఖాస్తుకు తనిల 20 వరకే గడువు ఉందడంతో టెన్షన్ పడుతున్నారు. ఇదిలా ఉంటే స్కూలకు ఇన్ కం తెచ్చి పెట్టే రిజిస్ట్రేషన్ల విషయంలో మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపిలో విభేదాలు లేవు

మూర్తిపై జూన్15 (యదార్థవాది) ఈ నెల 25న బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారని తెలంగాణ బీజేపీ ఇన్చార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ని మార్చేది లేదని బీజేపీ జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొనున్నారని తెలిపిండి. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు కానుందని వెల్లడించారు. నాయుడా పదిన పర్యటనను ఖమ్మంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నేతలంతా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంలో ఉంటారని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. రాష్ట్ర నాయకత్వం సమిష్టిగానే పనిచేస్తుందని తరుణ్ చుగ్ వెల్లడించారు.బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ల మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్నదం అభూత కల్పనగా కొట్టిపడేశారు. సకీట్ నేతృత్వంలో పిపక్షాల భేటీకి కాంగ్రెసే పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా హాజరవుతున్నారన్నారు. దీనికి బీజేపీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. పై స్థాయిలో అంతా కలిసి పని చేస్తారని, రాష్ట్రానికి వచ్చేసరికి విమర్శలు చేసుకుంటారన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ల సంస్కృతి ఇదేనన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్కు బీ టీంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో బీ టీంగా, కొన్నిసార్లు సీ టీంలో కూడా కాంగ్రెస్ పార్టీనే పోటీ పడుతోందని తరుణ్ చుగ్ అన్నారు.

గుజరాత్ లో బిపర్ జాయ్ బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

ధ్వంస మయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్కోట్లలో 2 టీమ్స్, జామ్నగర్లో 4 టీమ్ సిద్ధంగా ఉంది. వీటిలో పాటు 4'5 రిజర్వ్ టీమ్స్ని ఏర్పాటు చేశాం. ఇళ్ల ధ్వంసం కాకుండా చూడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3'6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పర్సినలను అధువలలో తీసుకొచ్చేయమని ప్రయత్నిస్తున్నట్లు ఎస్డీఆర్ఎఫ్ వెల్లడిరించింది.సాయంత్రం 4 నుంచి 8 గంటల మధ్య పాకిస్తాన్ తీరం సమీపంలోని కచ్లో ఉన్న పోర్టు వద్ద అది కేంద్రీకృతమవుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడిరించింది. ప్రస్తుతం గుజరాత్ తీరానికి 200 కిలోమీటర్ల దూరంలో బిపర్జాయ్ తుపాను ప్రయాణిస్తున్నదని తెలిపింది.దీంతో గుజరాత్ తీర ప్రాంతాల అల్లకల్లోలంగా మారాయి. తుపాను ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుపాను భారీ విధ్వంసం సృష్టించనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 70 గ్రామాలకు చెందిన 75 వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. త్రివిధ దళాలు సహా ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.తుపాన్ తీవ్రత అధికంగా ఉండుండని ప్రజలు ఇంద్ర నుంచి బయటకు రావద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఎస్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిలిట్ ముర్ముల్ట్ విజ్ఞప్తి చేశారు. బిపర్ జాయ్ తుపాన్ ప్రభావంతో ప్రస్తుతం తీర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సైనిక బలగాలను మోహరించామని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్ని పంపించింది. కొందరు గర్భిణీల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపార్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్కు వేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుపాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడురుగు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్. వేగం తీవ్ర తుపానుగా మారింది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 ' 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి.

సిద్దిపేటలో ఐటీ టవర్స్ ప్రారంభం

సిద్దిపేట జూన్15(యదార్థవాది) గ్రీతీయ తెణి నగరాలకు ఐటీ విస్తరించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. అనేక జిల్లా కేంద్రాల్లో సకల వసతులతో ఐటీ టవర్లను నిర్మించి కంపెనీలను ఆహ్వానిస్తున్నదని, అందుకు సానుకూలత రావడం నిరుద్యోగులకు వరం అన్నారు. ఇందులో భాగంగా సిద్దిపేట పట్టణ శివారులోని నాగులబండ వద్ద రూపొందించిన ఆనుకొని నిర్మించిన ఐటీ టవర్ను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్రావు, ఐటీ శాఖామంత్రి కేటీఆర్తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కర ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కలలోనైనా సిద్దిపేటకు ఐటీ హబ్ వస్తుందని అనుకున్నామా..? రామ్ము రాకపోతే సిద్దిపేట బల్లా అయ్యేదా..? సిద్దిపేటకు సీఎం కేసీఆర్ బలమైన పునాది వేశారు. తెలంగాణకు ఆయువుపట్టు సిద్దిపేట గడ్డ. ఐటీ టవర్ ప్రారంభంతో సిద్దిపేటలో 1500 మందికి ఉపాధి వచ్చింది. సిద్దిపేటకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం. ఐటీ టవర్ ప్రారంభం రోజునే నంస్థలు వచ్చి ఉద్యోగాలు ఇవ్వడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. ఐటీ హబ్కు మరిన్ని నిధులు మంజూరు చేసి విస్తరిస్తాం. సిద్దిపేటలో టీ హబ్ ఏర్పాటు చేస్తాం. 2014లో రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు కేవలం రూ. 56 వేల కోట్లు మాత్రమే. ఇవాళ రూ. 2.41 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ మోడల్ అంటే సమగ్ర, సమ్మిళిత, సమానాత్మక, సమతుల్య అభివృద్ధి అని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు రాత్రీల గ్రామీణ జనాభా ఉన్న తెలంగాణ దేశంలో 30 శాతం ఆదాయం సాధిస్తున్నాయి. హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని 7.7 శాతానికి పెంచాం. మిషన్ భగీరథకు పునాది పడిన గడ్డ సిద్దిపేట అని కేటీఆర్ తెలిపారు. మూడు ఎకరాల సువిశాల స్థలంలో రూ.63 కోట్లతో తీస్తున్న 4 అంతస్తుల్లో ఐటీ టవర్ను నిర్మించారు. ఈ టవర్ నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ 2020 మెసిలర్ 10న శంకుస్థాపన చేశారు. అదేరోజు విడిగ కంపెనీలకు ఐటీ శాఖ కార్యదర్శి సంతకాలు చేశారు. సిద్దిపేట ఐటీ టవర్లో కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రముఖ ఐటీ కంపెనీల పోటీ పడుతున్నాయి. మంగళవారం మొగా జాబ్మేళా నిర్వహించగా పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చారు. ఓవరాల్ డిజిటల్ (244 ఉద్యోగాలు), ఫిక్సిడ్ టెక్నాలజీస్ (100), ఆటోడెస్ ఏడ్యుటెక్ (80), జోహాన్ టెక్ (25), విజన్ ఇన్ఫో టెక్ (25), థోరాస్ టెక్నాలజీస్ (25), టీసీఐటీ క్లౌడ్ సెంటర్స్ (03), క్యాండ్ ఐటీ సర్వీసెస్ (25), కామ్స్ఎంక్స్ ఐటీ (25), ఎంఎన్సీఆర్ (25) అమృత సిస్టమ్స్ (25) ఇన్ఫోసోల్ (25) ఉద్యోగాలు కల్పించాయి. తొలుత 718 మందిని కంపెనీలు ఎంపిక చేసుకొన్నాయి. ఐటీ టవర్ ప్రారంభించిన మరు నిమిషం నుంచే పీరంతా పనిసేసేలా పనులు కల్పించారు. జాబ్మేళాలో ఉద్యోగాలు పొందినవారికి టాస్ ద్వారా శిక్షణ అందిస్తారు. సిద్దిపేట ఐటీ టవర్లో భాగస్వామ్యం అయ్యిందుకు పల్లిన కంపెనీలకు రెండేండ్లపాటు ఉచితంగా నిర్వహణ, అద్దె, చిచ్చుత్, ఇంటర్నెట్ బిల్లులు భారం లేకుండా చూస్తామని మంత్రి హరీశ్రావు భరోసా ఇచ్చారు.

నాగపూర్లో బీఆర్ఎస్ ఆఫీస్

నాగ్పూర్ జూన్15 (యదార్థవాది) మహారాష్ట్రలో గులాబీ పార్టీ ప్రభంజనం సృష్టిస్తున్నది. మరర్నాడులో పార్టీ విస్తరణపై దృష్టి సారించిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నాగ్పూర్లో పార్టీ శాశ్వత కార్యాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో నాగ్పూర్ మెత్తం గులాబీ మయమైంది. పట్టణమంతా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, జెండాలతో నిండిపోయింది. ఎక్కడ చూసిన సీఎం కేసీఆర్ ముఖచిత్రంతో కూడిన 'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' హోర్డింగ్లు దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని గాంధీబాగ్లో విశాలమైన స్థలంలో నిర్మించిన మహారాష్ట్ర బీఆర్ఎస్భవన్ను పార్టీ నాయకులు సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. తమ రాష్ట్రంలోనూ తెలంగాణ మాదలన్ను అమలు చేయాలని అక్కడి రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఐదు నెలల స్వల్ప కాలంలోనే మహారాష్ట్ర రాజకీయాలను, ఎకోనామీ పింరె నర్కార్ను బీఆర్ఎస్ కకావికలం చేస్తున్నది. సీఎం కేసీఆర్ నాందేడ్లో నిర్వహించిన దిన్న సమావేశానికే అక్కడి నర్కార్ దిగొచ్చింది. రైతుబంధు తరహాలో రైతులకు నంవత్సరానికి ఎకరాకు రూ.6 వేలు పంటపెట్టుబడి సహాయం గా అందిస్తామని అసెంబ్లీలో ప్రకటించింది. మహారాష్ట్రలో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి దాకా విస్తృత నెట్వర్క్ ఉన్న శరద్పవార్ ఫ్రిగేడ్తో పాటు ఆ రాష్ట్రంలోని దాదాపు అన్ని షేక్కర్ సంఘటనల్లు, పలు స్వచ్ఛంద సంస్థలు బీఆర్ఎస్లో విలీనం అయ్యాయి. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అని సీఎం కేసీఆర్ ఇచ్చిన నినాదంతో మహారాష్ట్ర రైతులు, యువకులు, మహిళలు అకర్షితులై గులాబీ గూటికి చేరువవు తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యే లు, జడ్పీ చైర్పన్లు, జడ్పీటీసీ సీలు సహా వందలాదిగా సర్పంచ్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా సీఎం కేసీఆర్ నమక్షంలో ఎన్సీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనశ్యామ్ షెలార్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు అహ్మద్నగర్కు చెందిన పలువురు ప్రముఖులు బీఆర్ఎస్లో చేరారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించండి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు రెడ్డి

భారతి నగర్ జూన్ 15(యదార్థవాది)భారతి నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శంకరయ్యకి వినతి పత్రం అందజేసిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు రెడ్డి.గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించనున్న సూతన వార్డు కార్యాలయం గురించి సమీక్ష సమావేశంలో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆర్డర్ రెడ్డి. బస్తీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న అన్ని వార్డ్ కార్యాలయాలు శుక్రవారం ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత జీహెచ్ఎంసి అధికారులకు ఆదేశించారు.అనంతరం భారతి నగర్ డివిజన్లోని అన్నమయ్య ఎంక్లేవ్,ఎం.ఐ.జి కాలనీ బి పార్క్ లో కాంపౌండ్ వాల్,అన్నమయ్య ఎంక్లేవ్ పార్క్ లో ఓపెన్ జిమ్ లకు ప్రతిపాదనలకు వినతి కార్పొరేటర్ పత్రంఅవ్వడం జరిగింది.త్వరలో మంజూరు చేయిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని ఆమె చెప్పుకొచ్చారు.

తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం అసెంబ్లీతో రాజీనామా చేసిన ఏకైక ఎమ్మెల్యే కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన పేరిట ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇంకా చేపట్టాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పని లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ ఎలిమినేటి సంపత్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి అనిత, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

-బాలాపూర్, జూన్ 15 (యుదార్థవాది)

బోయిన్ పల్లిలో పల్లె ప్రగతి

బతుకమ్మ బోనాలతో మహిళల కోలహలం

వేములవాడ, జూన్ 15 (యుదార్థవాది): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండి లతా శ్రీ కార్యదర్శి వాణి సభ్యులు మహిళలు రంగ రంగ వైభవోపేతంగా బతుకమ్మలు పేర్చి అందరూ అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామ పంచాయతీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు చెల్లించి వైదేహ్యం సమర్పించారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. పంచాయతీ సిబ్బంది గ్రామ సర్పంచ్ గుండి లతా శ్రీ దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గంగ్ లిలక్, ఉప సర్పంచ్ పిట్టల మోహన్, ఎంఆఈ శ్రీనివాస్ దీక్షితులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత,వార్డు సభ్యులు, నాయకులు గుండి శంకర్ ల తదితరులు పాల్గొన్నారు.

పహాడీ షరీఫ్ సీఐగా సతీష్ బాధ్యతలు

పహాడీషరీఫ్, జూన్ 15(యుదార్థవాది) పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా కే.సతీష్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ స్టేషన్లో పనిచేస్తున్న సిఐ బదిలీ కావడంతో ఆ స్థానంలో భువనగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే.సతీష్ బదిలీపై పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ కు సీఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని తెలిపారు.

కరీంనగర్ రూరల్ సిఐగా ప్రదీప్ కుమార్

సన్మానించిన ఎంపీపీ తిప్పని లక్ష్మయ్య

కరీంనగర్ రూరల్, జూన్ 15 (యుదార్థవాది) కరీంనగర్ రూరల్ సిఐ గా ఇదీవల బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ కుమార్ ను కరీంనగర్ ఎంపీపీ తిప్పని లక్ష్మయ్య, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, దుర్శేడ్ గ్రామ ఉప సర్పంచ్ సుంకేశల సంపత్ రావులు గురువారం కరీంనగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

జీతాల కోసం అంగన్వాడీల ధర్నా

కోరుకొండ, జూన్ 15 (యుదార్థవాది) కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో ఉన్న స్థానిక సమస్యలపై అలాగే జీతాలకై గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలో గల కోరుకొండ సీతానగరం గోకవరం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జి ఎం ఎస్ కే లతో వేలముద్రలు తీసివేయాలని, అలాగే గోకవరం మండలంలోని మల్లవరంలో జీఎంఎస్ కే.వేధింపులు ఆపాలని, పాలకు సంబంధించిన వేలముద్రలను అంగన్వాడి హెల్పర్ కు ఇవ్వాలని, కన్వర్జెన్సీ మీటింగ్ల నెలకొకసారి మాత్రమే పెట్టాలని, అంగన్వాడీలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎండ తీవ్రతను బట్టి కేంద్రాలు 12 గంటలకు మూసివేసే అధికారులకు అందుబాటులో ఉంటామని, అలాగే గోకవరం 13 సెంటర్లో గల వర్కర్ హెల్పర్ సమస్యపై దిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రాజెక్టు అధికారానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు, మాలతి, సుబ్బులక్ష్మి, ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

పహడీషరీఫ్, జూన్ 15(యుదార్థవాది) నిరుపేదలకి అమ్మ హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు.నియోజకవర్గం పరిధి లోని బల్లగి మున్సిపాలిటీ శ్రీరాం కాలనీ 18 వ వార్డ్ లో నివసిం ఉండే ఎన్.రమేష్ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు.ఆర్థిక స్తోమత లేక స్థానిక ప్రజా ప్రతినిధి లక్ష్మీనారాయణ ని సంప్రదించి మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల చెక్కును గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి బాధితురాలికి ఆ చెక్కును అందజేశారు.ఆయన మంత్రితో, కౌన్సిలర్ కొంచె లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు సమావేశం

కోరుకొండ, జూన్ 15 (యుదార్థవాది): కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల సమావేశం రాజా నగరం నియోజకవర్గం కోరుకొండ మండలం నరసింహపురం గ్రామంలో గురువారం రాజానగరం అసెంబ్లీ కన్వీనర్ ఏపీ ఆర్ చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యదర్శి పై సత్య కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ తొమ్మిది సంవత్సరంలో ఒక్కొక్క వర్గానికి జరిగిన లబ్ధి అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి మహిళా సాధికారిక కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవసాయలో మార్పులు పేదల జీవితాలలో వెలుగులు నింపే కార్యక్రమాల గురించి ప్రజలలోనికి తీసుకు వెళుతూ చేసిన అభివృద్ధిని పై బిజెపి కార్యకర్తలు విధిగా ప్రతిఒక్కరు ప్రతి తొమ్మిది సంవత్సరాలు అభివృద్ధిపై అందిస్తున్న సంక్షేమ పథకాల వివరించడానికి జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కోరుకొండ మండలం నరసింహపురం గ్రామం రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా ఆ రా చక పాలన నడుస్తుందని రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి వస్తున్న ప్రతి

పథకాన్ని నిధులన్నీ దారి మళ్లించి ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీకి ఇచ్చిన నిధులు కూడా స్వాహా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా కంటక పాలనకు చమరగీతం పాడడానికి ప్రజలు రెడీగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏపీ ఆర్ చౌదరి, జిల్లా అధ్యక్షులు బొమ్మల దత్త రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ రామచంద్రరావు సతీష్, సత్య సాయిరాం, బాల సుబ్రహ్మణ్య సింగ్ దుర్గారావు, వెంకన్న, సత్య నారాయణ, రజిని, నరసింహమూర్తి, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న కొప్పుల

గోపాల్ రావుపేట, బొట్లవనపల్లి గ్రామాలలో పర్యటన

ధర్మారం, జూన్ 15 (యుదార్థవాది) మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో 20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కంపుస్థాపన చేశారు. అనంతరం బొట్లవనపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు.మొదటగా బొట్లవనపర్తి చౌరస్తా వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూల మాలవేశారు.బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ అధ్యక్షంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కోలాటాలతో మంచ స్వాగతం పలికారు.గ్రామంలో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.మంత్రి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, సిసి రోడ్లను అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.గ్రామ పంచాయతీ వద్ద జాతీయ జెండాను ఎగరవేసి సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ పాఠశుద్ధ కార్యక్రమాలకు ప్రశంస పత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.మంత్రి వెంట డిఆర్డిఓ శ్రీధర్,ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ రెడ్డి,జెడ్పిటిసి పుస్కూరి పద్మజ జితేందర్ రావు,పెద్దపల్లి జిల్లా సహకార సంఘాల ఫోరం అధ్యక్షులు ముత్యాల బలరాం రెడ్డి, జిల్లా రైతు

సమన్వయ సమితి సభ్యులు వున్నూరి రామారావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాశాల రాజయ్య,గోపాల్ రావుపేట,బొట్ల వనపర్తి గ్రామాల సర్పంచులు జగగామ అంజయ్య, రెడపాక ప్రమీల శ్రీనివాస్,ఎంపీటీసీ మోతే సుజాత కనకయ్య,మాజీ సర్పంచ్ సింధూర రాకేశ్,ఎంపీడీవో బీవీ జయశీల ఎంపీఓ రమేష్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామారి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి దోనికేని తిరుపతి గౌడ్,యూత్ అధ్యక్షులు మంద శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు ఆకారి సత్యం,నందనవేణి కొమురయ్య ఆకారి మహేష్,ఆజాం బాబా, అధికారులు మహిళలు,ప్రజలు పాల్గొనారు.

కెసిఆర్ పాలనలో పల్లెల అభివృద్ధి

మండల అభివృద్ధి అధికారి ఎం.రమేష్

తాండూరు, జూన్ 15 (యుదార్థవాది) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాలనలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని మండల అభివృద్ధి అధికారి యం.రమేష్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతిని పురస్కరించుకుని బషీరాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో పల్లెల సాధించిన ప్రగతిపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ల వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎం. రమేష్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలలో గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని వెల్లడించారు. గ్రామాలలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమాలలో తాను పర్యటించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు పల్లెలు అభివృద్ధి చెందాలని ప్రత్యేక నిధులు కేటాయించడం, పల్లెల

అభివృద్ధి కోసం నూతన అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. తొమ్మిది సంవత్సరాలలో పల్లెలలో సాధించిన ప్రగతిని సమావేశాలలో వివరించిన వివరించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పారితోష్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందించడం జరిగిందని పారితోష్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముచ్చర్లలో పల్లె ప్రగతి వేడుకలు

గంధీరావుపేట, జూన్ 15 (యుదార్థవాది): పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని గంధీరావుపేట మండలం ముచ్చర్లగ్రామంలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ ప్రజలు పండుగ వాతావరణంలో గ్రామపంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి,గ్రామ పంచాయితీ కార్యాలయ అవరణలో సర్పంచ్ రజిత,ఎంపీటీసీ వంగ నృత్య, ఆధ్వర్యంలో పారితుద్ధ కార్మికులకు ,సలాం సాహెబ అన్న అవార్డు, శాలువాతో సన్మానించి, యాదరవు బుచ్చయ్య, రాజయ్య, విద్ధ శేఖర్,మూగ్గురికి అందజేశారు.అనంతరం రైతులకు కంపోస్ట్ షెడ్డు ఎరువుల పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రజిత మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయితీకి పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్, దంపింగ్ యార్డ్, వైకుంఠధామం, ట్రాక్టర్, తెలంగాణ క్రీడాప్రాంగణం, పల్లె దవాఖాన, సమకూర్చుకున్నామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామంలో జరిగిన అభివృద్ధిని అందరికీ తెలుపడం కోసం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని జరపడానికి రాష్ట్రముఖ్యమంత్రి

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావునిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది, పారితుద్ధ కార్మికుల కృషి ద్వారానే గ్రామం నిత్యం పచ్చదనంతో,పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్,మాజీసర్పంచ్, మాజీ ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, నాయకులు, అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల ధర్నా

అంబర్ పేట్, జూన్ 15 (యుదార్థవాది) అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో 18 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట డివిజన్ లో రోడ్ల పైపైపోయిన ప్రతి చోట నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని,స్థానిక ప్రజలకు ఏటు వంటి ఇబ్బంది కలగకుండా రోడ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులు కోరారు.

నట్టల నివారణకు మందులు

పెండ్రి, జూన్ 15 (యుదార్థవాది): సబ్బవరం మండలంలోని పల్లవాని పాలెం గ్రామంలో గురువారం గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు మేయడం జరిగింది. ఈ సందర్భంగా అరికాస వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎస్ సర్వత్రత మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 30 వరకు మందులంలో అన్ని గ్రామాల్లో గల మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు మేయడం జరుగుతుందని అన్నారు. మేకలు గొర్రెలు పెంపకపు దారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గొవిదాడ జేవి టి.కే.వి.రమణ రావు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకే ఈవెంట్ ప్రాడక్షన్స్ ప్రారంభం

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రాజు

పటాన్ చెరువు, జూన్ 15 (యుదార్థవాది) యువత, యువతకే మార్గదర్శి కావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు తెలిపారు. పటాన్ చెరువు పట్టణంలోని న్యూ మార్కెట్ రోడ్డులో ఏకే ఈవెంట్ మేనేజ్మెంట్ కార్యాలయంను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతి ఎండిఆర్ యువసేన సభ్యుడు యువకుడు స్వశక్తిగా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారన్న ధోరణి విడనాడి సొంతంగా ఎదగాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత స్వశక్తిగా ఆర్థికంగా ఎదగాలంటే స్వశక్తిని నమ్ముకుని ఏదో ఒక రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

మజీద్ పూర్ లో.. ఘనంగా పల్లె ప్రగతి



అమ్ముల్లాపూర్ మెట్, జూన్ 15 (యుదార్థవాది) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి అధ్వర్యంలో కార్యాలయం వద్ద ఉదయం జెండా ఆవిష్కరణ చేసారు. పల్లె ప్రగతి గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ సభలో నాడు నేడు జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించి ముగ్గురు ఉత్తమ సిబ్బంది అనుపాటి లింగస్వామి,అనుపాటిరంగయ్య,దేవమ్మలకు అవార్డులు అందజేశారు. అనంతరం పాఠశాలలో తెలంగాణ పటం మానవమోరం ఏర్పాటు పల్లె ప్రకృతి వనంలో నూపంచం వనభోజనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్‌ఎవోకుమిత,ఉపసర్పంచ్ గద్దం బాలకిషన్, వార్డు సభ్యులు అరుణప్రసాద్,దూసరిగణేష్, మేడిపల్లి సరిత, చెరుకూరి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి జమీల్, బిల్ కలెక్టర్ ఉపేందర్, అంగన్వాడి టీచర్లు, ఏటలు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యాలయ పరిధిలో వున్న కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానంలో చురుకైన 'అభ్యుదయ రైతులు' 14 మందికి సన్మానించారు. మాజీ మంత్రి వర్యులు, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిలుగా పాల్గొని రైతులను ఘనంగా సత్కరించారు. తొలిత ఆచార్య ఎన్జీ.రంగా, కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, టిడిపి యువనేత, ఉపసర్పంచ్అయినపూడిభానుప్రకాష్,సర్పంచులు బి.వెంకటేశ్వరమ్మ, బెల్లంకొండ అమలేశ్వరరావు, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.పి.శ్రీలత, కెవికె శాస్త్రవేత్తలు, గ్రామ ప్రముఖులు, పలు రైతు సోదరులు పాల్గొన్నారు.

కళ్ళజోళ్లను.. పంపిణీ చేసిన మండలి బుద్ధ ప్రసాద్

విజయవాడ, జూన్ 15 (యదార్థవాది) వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఘంటసాలలోని సాయి మినీ కళ్యాణ మండపంలో 57 మందికి కళ్ళజోళ్లను మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ చేతుల మీదగా అందజేశారు. మే నెల 29వ తేదీన ఘంటసాలలోని జడ్పీ హై స్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో వివిధ వ్యాధులతో బాధపడే రోగులను పరీక్షించడంతోపాటు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో 57 మందికి కళ్ళజోళ్లను గుర్తించగా, 35 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికచేశారు.రోటరీక్లబ్ఆధ్వర్యంలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ టిడిపి యువనేత అయినపూడి భాను ప్రకాష్, మూల్పూరి రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న ఆణి ముత్యాలు

పామర్రు, జూన్ 15 (యదార్థవాది) : నిమ్మకూరు గ్రామంలో రెసిడెన్షియల్ స్కూల్ నందు జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సర్టిఫికేట్, నగదు బహుమతి అందజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

స్వయం ఉపాధితో యువత ఎదగాలి

యువతకు అందుబాటులో స్కిల్ డెవలప్మెంట్ సేవలు :

సుహాసిని, జూన్ 15 (యదార్థవాది) ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరముల సుపరిపాలన రాష్ట్రానికి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలో భాగంగా విశాఖ నగరం లో స్కిల్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ నాదెళ్ల జ్యోతి ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ప్రాజెక్టులు అయినటువంటి హెల్త్ కేర్ సెంటర్స్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ సుహాసిని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధించిన ఘనత తో దేశంలో ప్రతి ఒక్కరికీ కమ్యూనికేషన్ అందించి, ప్రతి ఒక్కరూ మరోక చోట ఉద్యోగం చేసేలా కాకుండా, మరో 100 మందికి ఉద్యోగం ఇచ్చేలా ఉండాలి అని మోడీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్న నగరంలో స్కిల్ డెవలప్మెంట్ విజయవంతంగా నడుపుతున్న జ్యోతిని అభినందించారు. మోడీఆశయాలనురాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి ముందుకు తీసుకు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ కన్వీనర్ దాడి రమేష్, జిల్లా కార్యదర్శి చల్లా మంజుల, ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పల్లి మాధవి లత, మండల అధ్యక్షులు గోట్టివాడ వెంకటేశ్వరరావు, మండల జనరల్ సెక్రెటరీ సురేష్, ఓ బి సి వలిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

పాలకుర్తిలో ఝాన్సీ రెడ్డి పూజలు

దేవరుప్పుల, జూన్ 15 (యదార్థవాది) : పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన 'స్వయం భూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి' దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు మొట్ట మొదటి సారిగా జనగామ జిల్లా నుండి పాలకుర్తికి భారీ కాన్వయ్ తో బయలుదేరిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 'హనుమాండ్ల ఝాన్సిరెడ్డికి దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో 'దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్' అధ్వర్యంలో టపాసులు కాల్చి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

కెసిఆర్ నేతత్వంలో తెలంగాణ ఆర్థిక అస్తిత్వానికి ఆయువు పట్టయిన సింగరేణి సైతం కార్మిక సంక్షేమానికి కోట్లాది రూపాయలను ఖర్చు

ఉన్నత చదువులకు ప్రభుత్వ సహకారం

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూన్ 15 (యదార్థవాది) ఉన్నత చదువుల్లో మరింత రాణించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.గురువారం ఆమె విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షలలో మొదటి మూడు స్థానాల్లో మ నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యం అనే కార్యక్రమం ఆరిలోవలోని తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో జాతీయ గీతం ఆలాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య కు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం పెట్టడంతో పాఠశాలల అభివృద్ధికి పిల్లలలో మంచి సృజనాత్మకతను తీసుకువచ్చేందుకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అమ్మవడి, గోరుముద్ద నాడు -నేడు వినూత్న కార్యక్రమాలు పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అమ్మవడి ద్వారా పాఠశాలలో చదివే ప్రతి తల్లికి 15 వేల రూపాయలు అకౌంట్లో వేస్తున్నారని జగనన్న గోరుముద్దలు, విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నారని నాడు-నేడు క్రింద పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

రెవరెండ్ రాజారాం జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జూన్ 15 (యదార్థవాది) రెవరెండ్ రాజారాం జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పీరంచెరువు ఇమ్మానూయేల్ గాస్పల్ చర్చ్ పాస్టర్‌గా రాజేంద్రనగర్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యునిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారిగా రెవ రాజారాం కొనసాగుతిన్నారు. రాజారాం జన్మదిన వేడుకలు సన్ సిటీ లోని రుచి రాజ్ రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు డాక్టర్ కె.నతానియల్ బైబిల్ సందేశాలను అందజేశారు. సేవకుడు అనే పదానికి గొప్ప అర్థం ఉందన్నారు. సేవకుడు అంటే ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి దేవుని రాజ్య సువార్తను ప్రకటించే వ్యక్తి అన్నాడు. దేవుని సేవ చేసే సేవకునికి దేవుని కృప ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఆయన సేవచేసే రెవ. రాజారాంను దేవుడు అధికముగా ఆశీర్వదించి ఆయన సంఘాన్ని అభివృద్ధి చేసి కుటుంబ సభ్యులను దీవించి ఆదుకోవాలని ప్రార్థన చేశారు. అనంతరం రాజేంద్రనగర్ మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ కె.సుందర్ పాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఇమ్మానూయేల్ గాస్పల్ చర్చ్ విశ్వాసులు యోసేపు వినయ్‌ల ఆధ్వర్యంలో సైతం కేక్ కట్ చేయించారు.జన్మదిన వేడుకలలో రెవ.రాజారాం సతీమణి సిస్టర్ స్వర్ణలత కుమార్తెలు హేన ఎవాంజలిన్ రేనా కేథరిన్ రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవ.ఎ.మనోహరం కమిటీ సభ్యులు రెవ.ఆనంద్ పాల్ రెవ.పాల్ దేవరాజు రెవ.సురేష్ బ్రదర్ రాజ్ కుమార్ బ్రదర్ ఎ.డానియల్ అప్పరెడ్డిగూడెం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత

గోదావరిఖని, జూన్ 15 (యదార్థవాది) జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నద్ధత కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎన్నికల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్ వి.లక్ష్మీ నారాయణతో కలిసి తహసిల్దార్‌లతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత మాట్లాడుతూ మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. రెండవ విడత ఓటర్ నమోదు కార్యక్రమం కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూన్ 23 లోగా పూర్తి చేయాల్సి ఉందని, ఇప్పటికి కొన్ని మండలాల్లో 15 నుంచి 20 శాతం మాత్రమే ఇంటింటి సర్వే జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో 10 వేలకు పైగా ఓటర్ల తొలగింపు జరిగినందున వాటి వివరాలను మరోసారి ధృవీకరించాలని సూచించామని, క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. రామగుండంలో అధికంగా ఫోటో సిమిలర్ ఎంట్రీ లనుతొలగించామని, వాటిని సైతం ధృవీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఒక ఇంటిలో ఆరు కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలనువివరించాలని తెలిపారు. ప్రతి మండలంలో పోలింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలని పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు త్రాగు నీటి సౌకర్యం విద్యుత్ టాయ్లెట్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్లను మ్యాపింగ్ చేయాలని, సెల్ ఫోన్ సిగ్నల్ రాని పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కె.వీరబ్రహ్మ చారి తహసిల్దార్ లు ఎన్నికల డి.టి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో భట్టి జన్మదిన వేడుకలు

ఇల్లందు, జూన్ 15 (యదార్థవాది) కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకను ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మల్లు భట్టి విక్రమార్క చేపట్టినటువంటి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జయప్రదం కావాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరగాలని భట్టి విక్రమార్క నాయకత్వంలో రేపు జరగబోయేటటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దశగా వారి కృషి ఉండాలని కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలందించి రాబోయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ వారికి ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ దానియల్,పట్టణవర్కింగ్‌ప్రెసిడెంట్‌సుదర్శన్ కోరి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం.డి.జాఫర్, పట్టణ బీసీ సెల్ నాయకులు ఆవదుర్తి శంకర్,పట్టణ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లిశ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జగన్నాథం, జీవి భద్రం,ఈశ్వర్ గౌడ్, పంచాయతీ పరిషత్ జిల్లా చైర్మన్ ఎండి ఇబ్రహీం,ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు ఎండి మహబూబ్,వెంకట్ నారాయణ,కే లక్ష్మణరావు, సిహెచ్ కృష్ణ,ఎస్ కే.సలీం హేమంత్ కోరి,ఖాయం రమేష్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్కపల్లిలో పల్లె ప్రగతి సంబరాలు

ముస్తాబాద్, జూన్ 15 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాశోల్ల పద్మ-దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంగరంగ వైభవంగా గ్రామంలోని మహిళలు తెలంగాణ క్రీడ ప్రాంగణంలో బతుకమ్మల ఆట పాటలతో గ్రామస్తులంతా సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ప్రతినిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది సేవలకు గాను వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణవేణి,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మహిళా సంఘాల నాయకులు, వీహో జమున,అంగన్వాడి టీచర్ బాల లక్ష్మి,మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొడ్డ దేవదాస్,పార్టీ సీనియర్ నాయకులు అంకని రంజిత్,అంకని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తీసుకెళ్లండి

ఉప్పల్ ట్రాఫిక్ సీఐ అశోక్

ఉప్పల్, జూన్ 15 (యదార్థవాది) ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో 31 గుర్తు తెలియని ద్విచక్ర వాహనాలు ఉన్నాయని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ తెలిపారు. ఈ దిగువ పేర్కొనబడిన నంబర్లు గల వాహనాల యాజమానులు సంబంధిత పత్రాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చి వాహనాలు తీసుకెళ్లాలని కోరారు. ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్లు 040- 2785393, 8712662422 లలో సంప్రదించాలని కోరారు గుర్తు తెలియని వాహనాలు తీసుకెళ్లండి

అనాధల సేవ.. భగవంతుని పూజతో సమానం

అనాధ ఆశ్రమంలో వలిశెట్టి జన్మదిన వేడుకలు

బాలాపూర్, జూన్ 15 (యదార్థవాది) సైదాబాద్ సరస్వతి నగర్ కాలనీ కి చెందిన విశ్వహిందుపరిషత్ తెలంగాణ ప్రాంత కోశాధికారి, మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ముఖ్య సలహదారులు వలిశెట్టి లక్ష్మీశేఖర్ జన్మదినం మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని మానసిక వికలాంగుల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులందరికి విశేష అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దిక్కుమొక్కు లేని అనాధలకు సేవ చేస్తే ఆ భగవంతునికి సేవ చేసినట్లేనని ప్రతిఒక్కరు కూడ సేవా భావంతో ఉండాలని కష్టాలలో ఉన్న సాటి మనుషులకు సహాయం చేయాలని అన్నారు. ఈ సంధర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సేవాలను కొనియాడారు. యుక్త వయస్సులో ఇలాంటి వారికి సేవ చేయాలనే ఆలోచన రావడమే గొప్ప విషయమని, శ్రీ శ్రీనివాసం సేవా ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో కూడ అనాధలకు తమ వంతు మరింతగా సహాయ, సహకరాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

భానూరులో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

పటాన్చెరు, జూన్ 15 (యదార్థవాది) మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాంతయ్య, బీడీఎల్ సిఐ వినాయక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ప్రతినిధి (యుదార్థవాది): భారత చరిత్రలో సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లెప్రగతి దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు వెలుగొందుతున్నాయని జడ్పీ వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జడ్పీ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని కొత్త పంచాయితీ రాజ్ చట్టం తెచ్చి గ్రామ పంచాయితీ ఏర్పాటు, నిధులు, బాధ్యతలు పారితోష్య నర్సరీలు, చబుత్వరం , ఆహ్లాదకర వాతావరణం పెంపొందించిందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. పల్లె ప్రగతి వల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి పనుల వల్ల గ్రామాల రూపురేఖలే మారాయని సర్పంచులు, అధికారులు సమిష్టిగా కృషిచేయడం వల్లనే మంచి ఫలితాలు వస్తున్నాయని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 20 ఉత్తమ గ్రామపంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం మన కావడం గర్వకారణమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ కు జాతీయ స్థాయిలో ఉత్తమ జడ్పీగా అవార్డుకు ఎంపికైందని, 255 గ్రామపంచాయతీలు, 13 మండలాలు ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా సృష్ట సర్వేక్షన్ లో వరుసగా మూడుసార్లు ఫోర్ స్టార్ రేటింగ్ తో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పీటిసి లు, కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్, గంగుల్ శేకావలి సునీత నాయక్, గుండం నర్సయ్య, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అందని సర్కారు వైద్యం

దశాబ్ది ఉత్సవాలలో ప్రజా వైద్యంపై ఎమ్మెల్యేపి పచ్చి అబద్ధాలు..
సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

హుస్నాబాద్ ప్రతినిధి (యుదార్థవాది): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజా వైద్యం అందరికీ అందుబాటులో ఉందని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పచ్చి అబద్ధాలు చెప్పారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ లో ఉన్న 50 పడకల ఆసుపత్రిలో 50 పడకలు లేవని ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు అందరూ రోజు డ్యూటీకి రాకుండా సమయపాలన పాటించకుండ నక్రమంగా విధులకు రావడంలేదని డాక్టర్ లు వంతుల వారీగా డ్యూటీలు చేస్తున్నారని అనేక సార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల, ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ దృష్టికి పోయిన ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి కూడా ఎమ్మెల్యే దశాబ్ది ఉత్సవాల ప్రచారం కోసం ఆసుపత్రిలో రోగులకు సరిపడా మందులు, వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో హుస్నాబాద్ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులను, వసతులు, రోగులకు అత్యవసర పరిస్థితుల్లో అనువుగా ఉండేటట్లు ఎమ్మెల్యే సతీష్ కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు.

మొగల్ పహాడ్ గ్రామానికి సురక్షిత మంచినీరు అందించాలి

జిల్లా కలెక్టర్ విస్సంచిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని: అంతర్గాం మండలంలోని మొగల్ పహాడ్ గ్రామంలో గురువారం కాంగ్రెస్స్ పార్టీ నాయకులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు గత 15 సంవత్సరాలుగా గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చమురు నిలువల కేంద్రాల వల్ల, ఎస్.టి. ఏ.సి.యాష్ స్టోరేజ్ ఆనకట్టల వలన భూగర్భంలోని నీరు కలుషితమై త్రాగడానికి పనికి రాకుండా,భయట పనులకు కూడా ఉపయోగించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఉన్నదని,బంగారు తెలంగాణ అని చెప్పుకునే బిఆరెస్ పాలనలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచి నీటిని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం కళ్ళకు మొగల్ పహాడ్ గ్రామ ప్రజల పరిస్థితి కనబడట్లేదా అని ప్రశ్నించారు.మొగల్పాహాడ్ గ్రామ ప్రజలకు సంబంధించిన త్రాగునీరు విషయంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, గ్రామ ప్రజలకు మంచి నీటిని ట్యాంకర్ల ద్వారా గాని పైపులైన్ల ద్వారా యుద్ధ ప్రతిపాదిక అందించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. గ్రామంలో పర్యటించి,నిటిని ల్యాబ్ టెస్ట్ కు పంపించి ప్రజలకు మంచినిటి వసతిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా టీసీ

గోదావరిఖని: గోదావరిఖనిలో ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాకం బయట పడింది.ఓ విద్యార్థిని పాలిట పాఠశాల ఇచ్చిన టీసీ కాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. చంద్రశేఖర్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఇటీవల విద్యార్థిని పదవ తరగతి పూర్తి చేసింది. అయితే ఇటీవలే సదరు విద్యార్థినిని పాఠశాల నుంచి టీసీ తీసుకోగా సదరు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన టీసీలో అన్ని తప్పులు ఉండటంతో సదరు విద్యార్థినిని పాలిటెక్నిక్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు వెళ్లిన సమయంలో టీసీ చూసిన అక్కడి అధికారులు అన్ని తప్పులు ఉన్నాయని నిరాకరించారు. దీంతో యాజమాన్యం ఇచ్చిన టీసీని తీసుకుని మళ్ళీ పాఠశాలకు వెళ్లి అడగగా విద్యార్థినిని తల్లిదండ్రులపైనే పాఠశాలకు చెందిన ఓ వ్యక్తి దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు వెలువిత్తుకున్నాయి. కనీస పరిజ్ఞానం లేకుండా విద్యార్థులకు ఇచ్చే టీసీ విషయంలో ఇంత నిర్లక్ష్యం వహించిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం పై రామగుండం ఎంఈఓ సంపత్ రావును ఫోన్లో సంప్రదించగా విద్యార్థులకు ఇచ్చే టీసీ లలో నిర్లక్ష్యం వహించి,తప్పులు తడకగా ఇచ్చిన పాఠశాలపై విచారణ కోరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పంచాయితీ అధికారి ఆదుర్ల్లంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంను జిల్లా కలెక్టర్ శశాంక ఏటూరు నాగారం ఐటీడీఏ పిఓ అంకిత్ ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తూ ప్రత్యేక నస్థలంలో శాశ్వత గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన బాంధవుడు సాయంతో 200 రోజులు రామప్ప చెరువుకు తరలించి ఏర్పాటైన పథకాలు నిర్వించడం ద్వారా రెండు మండలకు నీరు అందించేలా కృషి చేస్తామన్నారు. మండల పరిషత్ కార్యాలయం చేపట్టి ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలను చేపట్టాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకితకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చుక్కల ఎంపీపీ విజయ సర్పంచ్ భారతి జిల్లా పంచాయితీ అధికారి నర్సర ఎంపీడీ విజయ భారతి ఆసిల్లార్ నరేష్ శ్రీనివాస్ రెడ్డి పంచాయితీ సెక్రెటరీ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అటహాసంగా చిట్కుల్ లో పల్లె ప్రగతి

పల్లె ప్రగతిలో పాల్గొన్న పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, డీపిఓ నరేష్ మోహన్ ఆకట్టుకున్న రప్పు కళాకారుల నృత్యాలు జిల్లా ఎస్.పి నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు జూన్15(యుదార్థవాది) ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పల్లెల ప్రగతి బాటలో నడుస్తున్నాయని,సీఎం కేసీఆర్ ని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న పల్లె ప్రగతి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్కుల్ గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం పురంగా నిర్వహించారు. దుష్ట కళాకారుల నృత్యాలు,బోనాలు ఎత్తుకుని గ్రామం అంతా తిరుగుతూ ప్రదర్శించారు.అనంతరం గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఎగరవేసి చిట్కుల్ గ్రామంలో చేసిన అభివృద్ధిపై పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, నీలం మధు ముదిరాజ్ ప్రగతి నివేదన చేశారు.అదేవిధంగా ఉత్తమ గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాలు,నానిబేషన్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె ఎత్తున సహకరిస్తే బోజనాలు నిర్వహించారు.ఏ గ్రామంలో లేని ఆహ్లాదకర వాతావరణం తిపని గట్టు వద్ద తయారు చేశామని తెలిపారు.రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు అభివృద్ధితో ఎలా ముందుకు దూసుకెళ్తున్నాయో చిట్కుల్ గ్రామానీ అదే మాదిరిగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.ముంతులు కిటికీలు, హరీష్ రావు లు సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు సహకారంతో ఇది సాధ్యమైందని తెలిపారు. నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సహకారం అందిస్తే ఏం చేయడానికైనా సిద్ధమని ఆయన తెలిపారు. ప్రజల మనిషిగా ఎప్పుడూ అందుబాటులో ఉండి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలోనే ఆనందం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు మంజూర్ మొహమ్మద్, డి.ఎల్.పి.ఓ నరేష్ రెడ్డి,ఎంపీటీసీ బాన్సిలాల్, ఎంపీటీ హరిశంకర్ గౌడ్,ఏఈపిఆర్ మల్లేశం పంచాయతీ కార్యదర్శి కవిత,ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వార్డు సభ్యులు దుర్గయ్య,కృష్ణవెంకటేశ్ భుజాంగం మురళి, రాజ్ కుమార్,ఆంజనేయులు,బిరప్ప,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్,మాజీ సీటీ సంపూ అధ్యక్షులు వెంకటేష్, వి.నారాయణ రెడ్డి ఎఎన్ఎంలు,ఆశ వర్కర్లు,మహిళా సమాఖలు,అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,ఎఫ్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల రూపు రేఖలు మార్చిన కేసీఆర్

రుద్రారంలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రుద్రారం జూన్ 15(యుదార్థవాది) పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె ప్రగతిలో అభివృద్ధి నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14వ రోజు పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామంలో పర్యాటు చేసిన పల్లె ప్రగతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్ధి గణపతి దేవాలయం అవరణలో ఏర్పాటు చేసిన హరితహారం లో పాల్గొని మొక్కలు నాటారు. దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రతి గ్రామం సమస్యలకు నిలయంగా ఉండేదని అన్నారు.చిత్తడి రోడ్లు,పొంగిన మురికి కాలువలు,మూలిన ఇల్లు, చెప్పి చెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు.సీఎం కేసీఆర్ నాయక త్వంలో గ్రామాల పరోభివృద్ధికి ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కీలక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీజెడ్పిటిసి సుప్రజ రెడ్డి,డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య,ఎంపీటీసీలు రాజు హరిప్రసాద్ రెడ్డి,ఎంపీటీసీ బన్సీలాల్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమీర్ పేట్ లో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ ప్రారంభం

హోరైన వికాస్ స్టార్ అల్లు అర్జున్
అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దం రవికుమార్

అమీర్ పేట్ జూన్ 15 (యుదార్థవాది)అమీర్ పేట్ లో అదునాతనంగా నిర్మించిన ఏసియన్ అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ ను గురువారం జకాస్ స్టార్ అల్లు అర్జున్ ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో అల్లు అరవింద్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి జకాస్ స్టార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దం రవికుమార్ తో పాటు వందలాది మంది అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు పాదెం వీరయ్య ఆధ్వర్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సరళ్క వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడాల ప్రవీన్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంఠ, బలబద్ర మణికంఠ,మాగాపు రాజు,పిల్లి గణేష్,నాగరాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.
భద్రాచలం జూన్ 15 (యుదార్థవాది)

విద్యుత్ పనుల కోసం నిధులు మంజూరు

ఆమీన్ పూర్,జూన్ 15(యుదార్థవాది) ఆమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐదం కొమ్ము నుండి ఆమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టనున్న 150 ఆయగుల రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ పనుల కోసం హెచ్ఎండిఏ జనీవల 4 కోట్ల 77 లక్షల 93 వేల రూపాయల నిధులు మంజూరు చేస్తూ తత్సరులు జారీ చేసిందని ఆమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురం గారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్డు విస్తరణలో భాగంగా 33 కెవి, 11 కెవి లైన్ల విద్యుత్ స్తంభాలను షిఫ్టింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు.ఇందుకు సంబంధించి అయ్యే ఖర్చును హెచ్ఎండిఏ అధికారులు సంబంధిత విద్యుత్ విభాగానికి చెల్లించేందుకు అమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.నిధుల కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ పాండు రంగారెడ్డి

మంజూరుకు సంహార సహకారం అందించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రహదారి విస్తరణ పనులు సైతం త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నట్లు తెలిపారు.ఇప్పటికే నవ్ రోడ్డు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన బీటీ రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. త్వరలోనే రోడ్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రధాన లింక్ రోడ్ల పనులు శరవేగంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

బిజెపి నాయకురాలు గోదావరికి సన్మానం

రామచంద్రపురం జూన్ 15(యుదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశానుసారం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియమించిన గోదావరి అంబరెడ్డికి రామచంద్రాపురం పట్టణంలో బిజెపి పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవ ముఖ్యమని, మీలో ఒకరిగా కార్యకర్తగా పనిచేస్తానని అని అన్నారు. పదవులు అలంకరణ మాత్రమేనని పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవకే కట్టుబడి అని అన్నారు. అదే విధంగా బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న కాలంలో పటాన్చెరు గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని కార్యకర్త లకు సూచించారు. ఈ కార్ య క్రమం లో సంగారెడ్డి జిల్లా కార్ య నర్వ ర్ రి సరస్వతి, పటాన్ చెరు నియోజక వర్గం కన్వినర్ కొలుకూరు రాజ శేఖర్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, రదిందర్ రెడ్డి, జన్నారం మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, పటాన్ చెరు మండల్ అధ్యక్షులు పీరేష్, పటాన్ చెరు పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ దాస్, రామచంద్రపురం పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మ, మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ,బసవమ్మ సంతోషి, బిజెపి నాయకులు నారాయణ,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, బిఎంఎస్ శ్రీనివాస్,రతని, శరత్, మల్లేష్, వెంకటేష్,కృష్ణారెడ్డి, సాయి కృష్ణ భూపాల్ రెడ్డి రాజు బలరాం, లక్ష్మణ్ గౌడ్,రాములు యాదవ్,ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు యాదగిరి,కొమరయ్య, సాయి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పాలనలో పల్లెలకు మహర్దశ

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 15 (యదార్థవాది) : గ్రామీణ తెలంగాణ రూపురేఖలను మారుస్తున్న పల్లె ప్రగతి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుల్తానియా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.దశాబ్ది దినోత్సవ కార్యక్రమంలో పల్లె ప్రగతిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతి పథంలో పల్లెలు దూసుకెళ్తున్నాయని రాష్ట్ర ఏర్పాటు అనంతరం పల్లెలకు మహర్దశ వచ్చిందన్నారు.ప్రభుత్వం అనేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడంతో పల్లెల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రతి పల్లెలో మంచినీటి సౌకర్యం రోడ్లు డంపింగ్ యార్డులు పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ ధామాలు కమ్యునిటీ భవనాల నిర్మాణాలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. పల్లెలు ప్రగతికి పట్టు కోమ్మలని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పల్లె ప్రకృతి వనాలు దంపింగ్‌యార్డులను నిర్మించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారని తెలిపారు.పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పట్టణాల్లో ఉన్న సౌకర్యాలను పల్లెల్లో కల్పిస్తున్నామని తాగునీటికి ఇబ్బందులు తొలగి ప్రకృతి వనాలతో పల్లెలన్నీ పచ్చందాలతో కనువిందు చేస్తున్నాయన్నారు. పల్లెలపై పట్టు ఉన్న కేసీఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా మంజూరైన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ యాదవ్ ఎంపీటీసీ ఎంపీపీ జయమ్మ ఏఎంసీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ జడ్పిటిసి తన్వీరాజ్ డిపిఓ ఆర్డిఓ చంద్రకళ ఎంపీడీవో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ గ్రామంలో పల్లె ప్రగతి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 15(యదార్థవాది) శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.అంతకు ముందు గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. పల్లె ప్రగతి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ జయమ్మ జడ్పిటిసి తన్వీరాజ్ ఆర్డిఓ చంద్రకళ ఎంపీడీవో ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభం

రాజేంద్రనగర్, జూన్ 15 (యదార్థవాది) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ప్రాంగణంలో పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది.రెండు రోజుల పాటు సాగనున్న ఈ ప్రదర్శనని విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీమ ప్రారంభించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి ఐసిఏఆర్ పుస్తక ప్రచురణల విభాగంతో కలిసి పీజేటిఎస్ఏయు నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఈ పుస్తక ప్రదర్శనని ఏర్పాటు చేసింది. వ్యవసాయ ఉద్యాన పశువైద్య ఫిషరీస్ విభాగాలకు సంబంధించిన ఐసిఏఆర్ ప్రచురించిన పుస్తకాలని ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు.విద్యార్థుల ఎదుగుదలలో పుస్తక పఠనం చాలా ప్రధానమని సీమ అన్నారు.ఈ ప్రదర్శనకు విద్యార్థులు అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని సీమ సూచించారు.ఈ పుస్తకపు ప్రదర్శనలో ఉంచిన పుస్తకాలు జర్నల్ సమాచారం విశ్వవిద్యాలయం లైబ్రేరియన్‌డాక్టర్ ఎన్.పి.రవికుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఐసిఏఆర్ ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాల కోసం.. ముడుపు విప్పిన గ్రామస్తులు

గరుడ సహనంపై శ్రీ సీతారామ చంద్రస్వామి ఊరేగింపు

గంభీరావుపేట, జూన్ 15 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గతంలో అకాల వర్షాలు, వడగండ్లు పడవద్దని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో భక్తులు, రైతులు వేసిన ముడుపు గురువారం ముడుపు విప్పి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ప్రతి ఏడాది లాగానే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కట్టు కానుకలు సమర్పించుకున్నారు. మహిళలుపెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



హబ్సిగూడ, జూన్ 15(యదార్థవాది) హబ్సిగూడ విద్యుత్ సెక్షన్ పరిధిలో 11కే.వి సి సి ఎం బి ఫీడర్, ఐ సి టి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా 16వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఈ ఎన్ రామ్ రెడ్డి తెలిపారు. ఫీడర్ పరిధిలోని వీఎస్టీ కాలనీ, భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుండి 3 వరకు, రాజీవ్ నగర్, శ్రీనగర్ కాలనీ, నాచారం మెయిన్ రోడ్డు, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ వన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆ సమయంలో ఉండదని వివరించారు. అలాగే 11 కెవి ఐఎస్ఐ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంరెడ్డి తెలిపారు. ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్, గ్రీన్ హిల్స్ కాలనీ, జి జి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ రాంరెడ్డి కోరారు.

ఒడ్డుగూడెంలో దశాబ్ది వేడుకలు

ఇల్లందు, జూన్ 15 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమం ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందిని సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల భాగ్యమ్మ,ఉప సర్పంచ్ జోగ.శేషగిరి ఎంపీటీసీ పూనేం లింగమ్మ,పీసా సభ్యులు కో ఆప్షన్ సభ్యులు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ఆశ సిబ్బంది,ఈజియస్ సిబ్బంది,గ్రామ సమాఖ్య మహిళలు,పంచాయతీ సెక్రటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కడవెండిలో పల్లె ప్రగతి దినోత్సవం

దేవరుప్పుల, జూన్ 15 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది వేడుకలలో భాగంగా 'పల్లె ప్రగతి దినోత్సవం' సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు' దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో 'తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం' కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,జాతీయ జెండాను ఆవిష్కరించి,అనంతరం ర్యాలీగా వెళ్లి 'మన ఊరు-మన బడి' పాఠశాలను ప్రారంభించి,అక్కడ ఏర్పాటు చేసిన సభలో పారిశుద్ధ్య కార్మికులకు కొత్త బట్టలు,అప్రాన్,బూట్లు ఇచ్చి సత్కరించారు. అనంతరం పాఠశాల అవరణలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కడవెండి రుణం తీర్చుకోవడానికి ఈ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తు న్నానని కడవెండికి చరిత్ర ఉందని మంచి చెడులను ఎంచి చూసే చైతన్యం ఈ గ్రామ ప్రజల్లో ఉందని మీ దయవల్ల గెలిచానని సీఎం కెసిఆర్ దయ వల్ల మంత్రిని అయ్యానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం,తహశీల్దార్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,సర్పంచ్ బెత్లినా రెడ్డి,ఎంపిటిసి కవిత,ఎంపీడీఓ సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,జిల్లా అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మణిపూర్ హత్యాకాండకు ముంబైలో ఆక్రోశం

నిజామాబాద్, జూన్ 15 (యదార్థవాది) గత నలబై రోజుల నుంచి మణిపూర్ రాష్ట్రంలో కూకి నాగా బ్రైబల్స్ పై సరసంహారం కొనసాగుతూన్న వార్తలు వినిపిస్తున్నాయి. అట్టి సంఘటనలకు విరుద్ధంగా దేశవ్యాప్తంగా పౌరుల నిరసనలు సాగుతున్నాయి. అందులో భాగంగానే ముంబై ఆజాద్ మైదానంలో "సమస్త క్రిస్టి సమాజ్" ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన జర్పారు. అందులో వక్తలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో తక్షణమే రాజ్యహింసను ఆపి శాంతిని నెలకొల్పాలి. రాష్ట్రపతి పాలన విధించాలి. మైథిల మరియు ప్రభుత్వపు హింసకు గురైన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి. భారత రాజ్యాంగం ప్రకారం దోషులను కఠినంగా శిక్షించాలి. దాదుల్లో నష్టపోయిన ఆదివాసుల చర్చిలను, పాఠశాలను, ఇండ్లను పునరస్థాపించాలి. తిరిగి స్వచ్ఛమైన నిర్భయ వాతావరణం నెలకొల్పాలన్న డిమాండ్ల నివేదిక కేంద్ర హెరాంమంత్రి చీఫ్ సెక్రటరీకి "సమాజ్" ప్రతినిధి బృందం మంత్రాలయనికి వెళ్లి అందజేశామంటూ సభాముఖన వారు తెలియజేశారు. అట్టి దానికి చీఫ్ సెక్రటరీ సానుకూలంగా స్పందించారని ప్రకటించారు. ఈ బృందంలో "సమాజ్" ఉపాధ్యక్షులు పౌల్ జోసఫ్, కార్యదర్శులు రోబిన్ రావుత్, గ్లెడా అల్మేడా, సంజయ్ లొండే, మహేంద్ర కాంబ్లే, చట్ట నిపుణులు సందీప్ గైక్వాడ్ లున్నారు. ఈ ధర్నాలో ముంబైలో నివసిస్తున్న మణిపూర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. మణిపూర్ సీఎం, కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామాలు చేయాలంటూ ఆక్రోశంతో ఆందోళనకారులు నినాదాలు చేశారు.

పల్లె ప్రగతితో.. ఆదర్శంగా ఎదిగిన పల్లెలు

నర్మాల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు

గంభీరావుపేట, జూన్ 15(యదార్థవాది) స్వతంత్ర భారత చరిత్రలో సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లెప్రగతి కార్యక్రమం తో దేశానికే ఆదర్శంగా, దిక్సూచిగా తెలంగాణ పల్లెలు వెలుగొందుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు అన్నారు.గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన నర్మాల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. కొత్త పంచాయితీ రాజ్ చట్టం తెచ్చి గ్రామ పంచాయితీ విధులు, నిధులు బాధ్యతలు పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. పల్లె ప్రగ తి కార్యక్రమం వల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి పనుల వల్ల గ్రామాల రూపురేఖలే మారాయన్నారు. సర్పంచులు, అధికారులు సమష్టిగా కృషిచేయడం వల్లనే మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కేంద్రం, తెలంగాణ మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్న దేశంలో ఉత్తమ పల్లెలు ఎక్కడున్నాయనీ అంటే తెలంగాణ పల్లెలే అని చెప్పక తప్పడం లేదన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పురం శోభారాణి, ఎంపీటీసీ గొర్రె బాలామణి, వార్డుసభ్యులు,ఎంపీయుపిఎస్‌నర్మాల ప్రధానోపాధ్యాయురాలు కత్తి స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి రూతు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సీఏ లు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై.. జోనల్ కమిషనర్ తో కార్పొరేటర్ల సమీక్ష

అంబర్ పేట్, జూన్ 15 (యదార్థవాది) అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో చర్చించారు. జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ అనిల్ రాజు, డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్, డిఈ ప్రవీణ్ లతో కార్పొరేటర్లు సమావేశమై తమ తమ డివిజన్లోని సిసి రోడ్లు, అభివృద్ధి పనులపైన ప్రత్యేకంగా చర్చించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డివిజన్లో రోడ్ల తవ్వకాల వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, తొందరగా సిసి రోడ్లు వేయాలని కార్పొరేటర్లు కోరారు. పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లన్నీ త్వరితగతిని పూర్తి చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ గారు తొందరలోనే పనులన్నీ పరిష్కారం అవుతాయని కార్పొరేటర్లకు హామీ ఇచ్చారు. అదేవిధంగా డిసిల్టింగ్ పనులు సరిగా జరగడంలేదని కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో గోల్నాక డివిజన్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఈ. విజయ్ కుమార్ గౌడ్, కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం

మోర్తాడ్, జూన్ 15 (యదార్థవాది) నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండములోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రలో పల్లె ప్రగతి దినోత్సవంను గ్రామ సర్పంచ్ ధరణి ఆనంద్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర శతాబ్ద ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భరణి ఆనంద్ మాట్లాడుతూ 2014కు ముందు అభివృద్ధి, 2014 సంవత్సరం తర్వాత అభివృద్ధి పల్లె ప్రగతి ప్రగతి నివేదిక వివరించారు బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. అలాగే పల్లె ప్రగతి ద్వారా పల్లెల్లో పెరిగిన మౌలిక వసతులు, పచ్చదనం, ఎంతగానో అభివృద్ధి జరిగిందని, పల్లె ప్రగతి గ్రాంట్ కింద గ్రామాలకు నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి ఎంతో దోహద పడిందని, వ్యవసాయానికి బాసటగా నిలిచిన చెక్ డ్యాం నిర్మాణం, రైతులకు 24 గంటల ఉచిత కరెంటుతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ పల్లెలు ఆయన తెలియజేశారు. దీనితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది అయిన 30మంది కార్మికులకు శాలువతో సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ 30 మందికి యూనిఫామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోగ ధరణి ఆనంద్, ఉపసర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, సెక్రటరీ రామకృష్ణ, వార్డు మెంబర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు,స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం

ఎడపల్లి, జూన్ 15 (యదార్థవాది) : ఎడపల్లి మండము లోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెస్సీ ఫారం, బాపునగర్, బ్రాహ్మణపల్లి, జాన్కంపేట్, తదితర గ్రామాలతో పాటు, ఎడపల్లి మండల కేంద్రలో పల్లె ప్రగతి దినోత్సవంను గ్రామ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్ తో పాటు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 ముందు అభివృద్ధి, 2014 తర్వాత అభివృద్ధి వివరించారు బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాల కాలంలో ఎంత అభివృద్ధి జరిగిందని అన్నారు. అలాగే పల్లె ప్రగతి ద్వారా పల్లెల్లో పెరిగిన మౌలిక వసతులు, పచ్చదనం, ఎంతగానో అభివృద్ధి జరిగిందని, పల్లె ప్రగతి గ్రాంట్ కింద గ్రామాలకు నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి ఎంతో దోహద పడిందని, వ్యవసాయానికి బాసటగా నిలిచిన చెక్ డ్యాం నిర్మాణం, రైతులకు 24 గంటల ఉచిత కరెంటుతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ పల్లెలు ఆయన తెలియజేశారు. దీనితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఓ ముగ్గురికి నగదు పారితోషకం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు షేక్ జావిద్ బాబా,గుంజరి మనిషా రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పి.రాజేశ్వర్,అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Happy Birthday
ముషీరాబాద్ యస్‌హెచ్‌ఓ
జహంగీర్ యాదవ్ గారికి
పుట్టిన రోజు
శుభాకాంక్షలు..
మహబూబ్
సీనియర్ జర్నలిస్ట్

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.